
విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 180 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 24 జూలై 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 180 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 24 WEDNESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# హు కిల్డ్ బాబాయ్? త్వరలో జవాబు వస్తుంది: సీఎం చంద్రబాబు



అమరావతి: రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రెండు నెలల సమయం తీసుకుని రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనకు వచ్చామని తెలిపారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. "పీవీ ఆర్థిక సంస్కరణలు దేశంలో పెనుమార్పులకు నాంది పలికాయి. విజన్ 2020 తయారు చేశాక అభివృద్ధి ప్రారంభించాం. నాడు ఐటీకి ప్రాధాన్యమిచ్చాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో బ్రహ్మాండంగా అభివృద్ధి సాధ్యమైంది. ఇవాళ తెలుగువాళ్లు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కనిపించే పరిస్థితి వచ్చింది. తెలుగువారు అంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారు.

**అమరావతికి మళ్లీ మంచి రోజులు..**

క్లిష్ట సమయంలో ఓటు చీలకూడదనే ఒకే ఒక ఉద్దేశంతో పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెదేపా, జనసేన కలిసి పనిచేస్తాయని మొదటగా పవన్ చెప్పారు. ఇద్దరం కలిసిన అనంతరం భాజపా కూడా ముందుకొచ్చింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నరకం చూశారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఈ ఎన్నికల ఫలితాలు..రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలిచ్చిన తీర్పు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవరకు సమష్టిగా ముందుకెళ్తాం. అమరావతిని సర్వ నాశనం చేశారు. రాజధాని కలను చంపేశారు. అమరావతి దేవతల రాజధాని.. అలాంటిది నిన్నటి వరకు ఏమైందో మనం చూశాం. కేంద్ర ప్రభుత్వం రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చి బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు కేటాయించింది. అమరావతికి మళ్లీ మంచిరోజులు వచ్చాయనే ఆశ అందరిలో కనిపిస్తోంది. రాజధాని నిర్మాణం పూర్తయి ఉంటే దాదాపు రెండు..మూడు లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపద వచ్చి ఉండేది. ఈ రోజు అప్పులు చేయాల్సిన అవస్థ తీరేది. తెదేపా హయాంలో ఏపీ జీవనాడి పోలవరం 72శాతం పూర్తయింది. 2020-21 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు. కావాలని కాంట్రాక్టర్లను, అధికారులను మార్చడం.. రివర్స్ టెండరింగ్‌కు వెళ్లడం చేశారు. పోలవరాన్ని సాధ్యమైనంత తొందరలోనే పూర్తి చేస్తామని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్దిష్టమైన హామీ ఇచ్చారు. మన స్ఫూర్తిగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

**మరో 3 శ్వేతపత్రాలు విడుదల చేస్తాం..**

వివేకా హత్య కేసు అనేక మలుపులు తిరిగింది. హత్య జరిగాక ఘటనాస్థలికి సీఐ వెళ్లారు. సీబీఐకి విషయం తెలపడానికి ఆయన సిద్ధపడ్డారు. కానీ, ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసి సీఐకి పదోన్నతి ఇచ్చింది. విచారణాధికారిపై కేసు పెడితే హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకునే పరిస్థితి. నేరస్థుడే సీఎం అయితే పోలీసులు కూడా వంత పాడే పరిస్థితి. వివేకా హత్య కేసు నిందితుల అరెస్టుకు వెళ్లిన సీబీఐ సిబ్బందే వెనక్కి తిరిగి వచ్చారు. హు కిల్డ్ బాబాయ్ అనే ప్రశ్నకు త్వరలోనే జవాబు వస్తుంది. ప్రభుత్వ ఆదాయం ఐదేళ్లలో దోపిడీ జరిగింది. ఇసుక, మద్యం వంటివి రూ.లక్షల కోట్ల మేర దోపిడీ జరిగాయి.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్పష్టం చేశారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, భాజపా ఎంపీలతో కలిసి ఆమె మాట్లాడారు." ఏపీలో వెనుకబడిన జిల్లాలకు కేంద్ర సాయం అందిస్తోంది. రాయలసీమలోని నాలుగు, ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి ఏడాదికి రూ.50కోట్లు చొప్పున ఇస్తున్నారు. ఈ ఏడింటితో పాటు వెనుకబడిన ప్రకాశం జిల్లాను కూడా కలిపారు. మొత్తం రాష్ట్రంలోని 8 జిల్లాలకు సహకారం అందిస్తున్నారు.నాడు, నేడు, రేపు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని విధాలుగా సహకరిస్తుంది. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సహకరిస్తున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.269 కోట్లు కేటాయించారు" అని పురందేశ్వరి తెలిపారు.

# చేసిన పాపాల నుంచి జగన్, ఆయన బ్యాచ్ తప్పించుకోలేరు: మంత్రి గొట్టిపాటి



అమరావతి: మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలు కాలిపోయిన ఘటనకు విద్యుదాఘాతం కారణం కాదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. చేసిన పాపాలు తుడిచిపెట్టేందుకు వైకాపా నేతలు వరుస కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.నేరాలు చేసి సాక్ష్యాలు చెరిపివేయడంలో వైకాపా ఆరితేరిన పార్టీ అని.. అది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉండగా నెల్లూరు కోర్టులోనే దస్త్రాలు దొంగతనం చేయించారని ఆరోపించారు. అధికారం పోయాక యనమలకుదురు కరకట్టపై దస్త్రాలు తగులబెడుతుంటే ప్రజలే వెంబడించి పట్టుకున్నారని తెలిపారు.ఇప్పుడు మాజీ మత్రి పెద్దిరెడ్డి పాపాలు మాయం చేసేందుకే మదనపల్లెలో దస్త్రాలు తగలపెట్టించారని మంత్రి ఆరోపించారు. సాక్ష్యాల మాయం కేసులకు సంబంధించి జరుగుతున్న వరుస ఘటనలన్నింటిలో వైకాపా కుట్రలు బహిర్గతమవుతున్నాయన్నారు. చేసిన పాపాల నుంచి జగన్, ఆయన బ్యాచ్ తప్పించుకోలేరని హెచ్చరించారు. నేరస్థులు ఎంతటివారైనా వదిలేది లేదన్నారు. తప్పు చేసిన వారిని చట్టపరంగా శిక్షిస్తామన్నారు.

# మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇది

న్యూఢిల్లీ : లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని మోదీ స్పందించారు. మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇదని కొనియాడారు.దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్ అని పేర్కొన్నారు.' 'మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్త బాటలు వేశాం. మౌలిక, తయారీ రంగాలను బలోపేతం చేసేలా ఈ బడ్జెట్ ఉంది. దేశ ఆర్థికాభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదం చేస్తుంది. ఉద్యోగ కల్పన, స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చాం. ఎంప్లాయిమెంట్ లింక్‌డ్ స్కీమ్ ద్వారా కొత్త ఉద్యోగాల కల్పన జరుగుతుంది. కొత్త ఉద్యోగులకు తొలి జీతం మా ప్రభుత్వమే ఇస్తుంది. కోటి మందికి ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తున్నాం. ఇంటర్న్‌షిప్ ద్వారా గ్రామీణులకూ పెద్ద కంపెనీల్లో పనిచేసే అవకాశం ఉంటుంది"



**యువతరం కలలు నెరవేర్చే బడ్జెట్**

బడ్జెట్‌లో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేశాం. యువతరం కలలు నెరవేర్చే బడ్జెట్ ఇది. గ్రామం నుంచి మహా నగరం వరకూ అందర్నీ వ్యాపారవేత్తలను చేయడమే మా లక్ష్యం. ముద్రా రుణాల పరిధిని రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు పెంచాం. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చుతున్నాం. ఎంఎస్ఎంఈలకు రుణాలు అందించేందుకు కొత్త పథకం తీసుకొస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# నేను తప్పు చేసినా చర్యలు తీసుకోండి: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి: రాష్ట్ర భవిష్యత్తు, ఏపీ పునర్‌నిర్మాణం కోసం జనసేన పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడారు.ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారని, వారందరి స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు."వైకాపా పాలనతో రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతోపాటు పోలవరం, అమరావతి ఆగిపోయాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయి. సహజ వనరులు దోపిడీకి గురయ్యాయి. పెట్టుబడులు కూడా రాకుండా చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం



చంద్రబాబు వంటి సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడి ఆధ్వర్యంలో కలిసి పనిచేస్తాం. ఎవరూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దు. అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయాలి. తప్పు చేస్తే జనసేన వారిపైనా చర్యలు ఉంటాయి. నేను తప్పు చేసినా చర్యలు తీసుకోవాలి"అని పవన్ అన్నారు.

# 'నాడు- నేడు' పనులపై సమగ్ర విచారణ: అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

అమరావతి: వైకాపా ప్రభుత్వం చేపట్టిన 'నాడు-నేడు' పనులపై సమగ్ర విచారణ చేయిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. శాసనసభ రెండోరోజు సమావేశాల్లో భాగంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. పలువురు సభ్యులు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం చేపట్టిన 'నాడు-నేడు' పనుల్లో భారీగా అవినీతి జరిగిందని తెదేపా ఎమ్మెల్యేలు తెనాలి శ్రవణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, ఏలూరి సాంబశివరావు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**'నాడు-నేడు'లో పెద్ద ఎత్తున దోపిడీ: ధూళిపాళ్ల**

ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ 'నాడు-నేడు' ద్వారా అద్భుతాలు జరిగినట్లు వైకాపా నేతలు ప్రచారం చేసుకున్నారని.. కానీ పెద్ద ఎత్తున దోపిడీ జరిగిందని ఆరోపించారు. తమకు కావాల్సిన వాళ్లకు టెండర్లు కట్టబెట్టారన్నారు. తన నియోజకవర్గం పొన్నూరులో పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేశారని సభ




దృష్టికి తీసుకొచ్చారు. పాత భవనాలకే రంగులు వేసి బిల్లులు పెట్టారన్నారు. స్కూళ్లలో బాగున్న నాపరాయి ఫ్లోరింగ్ తీసివేసి గ్రానైట్ వేశారని.. దీనికోసం అంచనా వ్యయం పెంచి దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. పనులు అయ్యాక కూడా పాఠశాలల్లో టాయిలెట్లు ఘోరంగా ఉన్నాయన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని కోరారు. ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ వైకాపా నేతలనే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తించారన్నారు. చాలా చోట్ల పనులు చేపట్టి కూడా స్కూళ్లను మూసివేయించారని.. ఇది దారుణమన్నారు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ఈ వ్యవస్థను గాడిలో పెడతారనే నమ్మకం అందరికీ ఉందని చెప్పారు.

**గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థ దెబ్బతింది**

అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని తెలిపారు. 'నాడు-నేడు'పై ప్రభుత్వం విచారణ చేపడుతుందన్నారు. గతంలో నాసిరకం పనులు ఎందుకు చేపట్టారు? పనులు ఎందుకు సరిగా జరగలేదు?అనే అంశాలపై ఆరా తీస్తామన్నారు. "ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మారుస్తాం. అందుకే మెగా డీఎస్సీ వేశాం. ఉపాధ్యాయుల సంఖ్యను పెంచుతాం. వైకాపా ప్రభుత్వం ఉపాధ్యాయులను అన్నిరకాలుగా ఇబ్బంది పెట్టింది. ఆ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. తొందరపాటు నిర్ణయాలు కాకుండా ఒక పద్ధతి ప్రకారం అన్నీ చేస్తాం. తొలి ఏడాదిలో కేజీ టు పీజీ వ్యవస్థ ప్రక్షాళన చేపడతాం" అని లోకేశ్ తెలిపారు.

# నీట్ మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు: సుప్రీంకోర్టు



దిల్లీ: నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సీజేఐ ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది.నీట్ మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. "ఝార?ండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నాలోని కేంద్రాల్లో నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకైందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 155 మంది లబ్ధిపొందినట్లు తెలుస్తోంది. ఈ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలి. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధరణకు రావడం ప్రస్తుత దశలో కష్టం. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారు. వారిలో అనేకమంది వందల కి.మీల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు.ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండేతో పాటు మరి కొందరు దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది.

# అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు: నిర్మలా సీతారామన్



దిల్లీ: రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు.కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు.

**ఆ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ..**

ఈ సందర్భంగా విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం" అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు.విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ - చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని తెలిపారు.

# ఏపీ ప్రజలు ఊపిరి పీల్చుకునే బడ్జెట్ ఇది



దిల్లీ: ఐదేళ్ల జగన్ పాలనలో ఏపీ సుమారు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు విమర్శించారు. తెదేపా ఎంపీలతో కలిసి దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."జగన్ పాలనలో ఏ ప్రజాస్వామ్య వ్యవస్థా సక్రమంగా లేకుండా పోయింది. అమరావతికి రైతులు భూములిస్తే జగన్ శ్మశానం చేయాలని చూశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజల్లో విశ్వాసం పెరిగింది.మా ప్రభుత్వంలో కేంద్రం నుంచి అమరావతికి నిధుల ప్రకటన రావడం సంతోషదాయకం. భవిష్యత్తులో కూడా అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామనడం చాలా గౌరవం. వెనుకబడిన ప్రాంతాలకు కూడా ప్రత్యేక నిధులు ఇస్తామన్నారు. ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఊపిరి పీల్చుకునే బడ్జెట్ ఇది. బడ్జెట్ ద్వారా ఏపీకి నూతన విశ్వాసాన్ని కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు"అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తమిళనాడు రాష్ట్రం కు చెందిన చైన్ స్నాట్చింగ్ గ్యాంగ్ అరెస్ట్



రాయల్ జర్నలిజం, (రాయచోటి ) జులై 23 : అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, రాయచోటి డీఎస్పీ రామచంద్రరావు ఆదేశాల మేరకు రాయచోటి ఇంచార్జీ సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ భక్తవత్సలం తమిళనాడు రాష్టం కు చెందినా హీరన్ చైన్ స్నాట్చింగ్ గ్యాంగ్ ను మంగళవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్లితే ఈ నెల 6 వ తేది రాత్రి రాయచోటి టౌన్, కొత్తపేట రోడ్డు, హనుమాన్ జంక్షన్ వద్ద రాయచోటి టౌన్ కు చెందిన బాగ్యలక్ష్మి మహిళా వాకింగ్ వెళ్లి వస్తూ ఉండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ లో వచ్చి సదరు మహిళా మేడలో నుండి బొట్టు చైను స్నాట్చింగ్ చేసుకొని వెళ్లడంతో ఆ మహిళ పోలేదు స్టేషన్ కు సమాచారం తెలిపింది.వారి గురించి రాబడిన సమాచారం మేరకు ఈ నెల 22 వ తేది తమిళనాడు రాష్టం కు చెందినా హీరన్ చైన్ స్నాట్చింగ్ గ్యాంగ్ అయిన యూనస్ హుస్సేన్ రాయత్ అలీ, హంస యూనస్ లను అరెస్ట్ చేసి విచారించగా వారు పుంగనూరు, రాయచోటి టౌన్ యందు చైన్ స్నాట్చింగ్ చేసినట్లు ఒప్పుకోనినారు. వారి వద్ద నుండి సుమారు 45 గ్రాముల బంగారు చైన్ రికవరీ చేసి నేరం కు ఉపయోగించి పల్సర్ మోటార్ సైకిల్ ను సీజ్ చెసి ముద్దాయిలను కోర్టుకు హాజరుపరిచారు.

# బురకాయల కోటలో జిల్లా పరిషత్ సీఈవో ఆకస్మిక తనిఖీ



రాయల్ జర్నలిజం (మొలకలచెరువు) జూన్ 23 : జిల్లా పరిషత్ సీఈఓ గ్లోరియా మంగళవారం మొలకలచెరువు మండలము బురకాయాలకోట-1 గ్రామ సచివాలయం ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.అటెండెన్స్, మూవ్మెంట్ రిజిస్టర్ లు తనిఖీ చేశారు. సచివాలయం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆజాద్ తో త్రాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు గురించి మోహన్ ప్రతాప్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో త్రాగునీటి పరీక్షలు, ఓ. హెచ్. ఎస్. ఆర్ క్లినింగ్ గురించి వివరాలు అడిగారు. సచివాలయం సిబ్బంది తో సమయపాలన, సర్వీసెస్ గురించి అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పోలప్ప, గౌస్ భాష, సీనియర్ సహాయకులు ఈశ్వర్ , జూనియర్ సహాయకులు సతీష్,టైపిస్ట్ రవి,అటెండర్ ఖాయుమ్ ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఎంపిడిఓ మొలకలచెరువు.

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆర్టీవో



రాయల్ జర్నలిజం ( మొలకలచెరువు ) జూన్ 23 : తంబళ్లపల్లె నియోజకవర్గం మొలకలచెరువు మండల పరిధిలో ఆర్టీవో తనిఖీ నిర్వహించారు సుమారు 7 వాహనాలను వారు తనిఖీ చేసి ధృవపత్రాలు సరిగా లేని కారణంగా వారికి చలానా విధించారు. వాహనదారులు తప్పనిసరిగా ధృవపత్రాలు తమ వద్ద ఉంచుకొని సహకరించాలని వారు కోరారు. ధృవపత్రాలు సరిగా లేకుండా రోడ్లపై ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పక తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో శివలింగయ్య తోపాటు ఆయన సిబ్బంది ములకలచెరువు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవ్యంధ్ర బలిజ సంఘం నూతన కా ర్యవర్గం ఎన్నిక



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) జూలై 23 : 2024-26 కాలానికి నవ్యంధ్ర బలిజ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నవ్యంధ్ర బలిజ సంఘం వ్యవస్థాపకులు కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం జరిగినది. సంఘం మండల అధ్యక్షులుగా కావలి. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ శ్రీకాంత్, సంఘ సలహాదారులుగా యనమల మదన్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంటా వెంకట కృష్ణయ్య, కోశాధికారిగా యనమల విశ్వనాథ్, గౌరవాధ్యక్షులుగా కడియాల వెంకట సూర్య ప్రసాద్, మచ్చు రెడ్డన్న, దొంతు రవిశంకర్ ప్రసాద్,ఉపాధ్యక్షులుగామురికి నాటి రెడ్డయ్య, నగుబోతు భాస్కర్,రాజా, కటవమీది ఆంజనేయులు, కార్యదర్శులుగా మురికినాటి వేణు,చిన్న కొండు భాస్కర్, గంగిశెట్టి, శివరాం లను ఎన్నుకోవడం జరిగింది.

# మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జులై 23 : మహిళలు చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నేరాలను నియంత్రించడానికి జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. మంగళవారం ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని నిర్మానుష్య ప్రదేశాలలో, ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహించి, అనుమానిత ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను, నిల్వలను, వినియోగాన్ని అరికట్టడానికి, ఆకతాయిల ఆగడాలను కట్టడి చెయ్యడానికి ఈరోజు జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది పగటి పూట గస్తీ నిర్వహించడం జరిగిందన్నారు. నిర్మానుష్య ప్రదేశాలలో, ఆకతాయిలు ఎక్కువగా ఉండడానికి, నేరాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది విస్తృతంగా గస్తీ నిర్వహించారని తెలిపారు. ప్రధాన కూడళ్ళలో, పాఠశాలలు, కళాశాల వద్ద, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా మహిళల పట్ల, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి ఇతర ముత్తు పదార్థాలను రవాణా చేసిన, కలిగి ఉన్న విక్రయించిన అట్టి వారిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారు వాటి బారి నుండి బయట పడాలనే ఉద్దేశం ఉంటే పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. అటువంటి వారికి రీహాబిలిటేషన్ సెంటర్ లకు పంపి కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



# ఎమ్.ఎస్.ఎఫ్ మాల విద్యార్థి సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షులుగా మలతోటి నరేష్ నియామకం



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జులై 23 : సార్వత్రిక ఎన్నికల అనంతరం మాల మహానాడు రాయలసీమ జిల్లాల కార్యవర్గ సమావేశం జులై 22న తిరుపతి పట్టణం యూత్ హాస్టల్ నందు మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కలికిరి మండలం అద్దవారిపల్లెకి చెందిన మలతోటి నరేష్ ను మాల విద్యార్థి సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు తాను ఒక సైనికుడిలా పని చేస్తాను అని తెలిపారు.మాల జాతి అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా శ్రమిస్తాను అని తెలిపారు. మాల విద్యార్థులకు అదేవిధంగా పేద విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తాను అంతేకాకుండా మాలా విద్యార్థులలో విద్య మరియు సాధికారతను పెంపొందించే విధంగా పని చేస్తాను, మాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు సవాళ్లను పరిష్కరించడానికి పోరాటం చేస్తాను, మాల విద్యార్థుల తమ ఆందోళనలు మరియు ఆకాంక్షలను వినిపించేందుకు ఒక వేదికను ఏర్పాటు చేసే విధంగా పనిచేస్తాను, మాల కమ్యూనిటీ యొక్క సమగ్ర అభివృద్ధి మరియు అభ్యున్నతికి కృషి చేస్తాను అని తెలిపారు. తన పై నమ్మకం ఉంచి తను పదవి కేటాయించిన మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కాలిపోయాయా? కాల్చేశారా?

- రెవిన్యూ దస్త్రాలకేది భద్రత?
- రికార్డుల దగ్ధంపై ప్రభుత్వం సి. బి. ఐ. విచారణకు ఆదేశించాలి
- మాలమహానాడు డిమాండ్



రాయల్ జర్నలిజం (పీలేరు) జూలై 23 : పీలేరు మండల కేంద్ర మాలమహానాడు కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు బద్దె భానుప్రకాష్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈనెల 21వ తేదీ ఆదివారం నాడు అర్ధరాత్రి 11:22 గంటల సమయంలో అసైన్డ్ 22-%ూ%, కోర్ట్ కేసుల ఫైల్స్, భూముల రీ సర్వే ఫైల్స్ దగ్ధం కావడంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి, రికార్డులు కాలిపోయాయా? కాల్చేశారా? అన్న విషయం తేటతెల్లం చేయాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, మాట్లాడుతూ జిల్లాలో మదనపల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల పరిధిలో గత ఐదేళ్ల కాలంలో వెల కోట్ల విలువైనప్రభుత్వ భూములను కాజేశారని ప్రభుత్వం జిల్లాలోని భూ బాగోతాలను వెలికి తీసేందుకు ఐఏఎస్ అధికారిని మదనపల్లి సబ్ - కలెక్టర్ ని నియమించింది ఈ నేపథ్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు దగ్ధం కావడంపై వారు తీవ్రంగా స్పందించారు అగ్నిప్రమాదం తీరు పలు అనుమానాలకు తావిస్తోందని చెప్పారు ఆదివారం రాత్రి 10:30 వరకు కార్యాలయంలో ఉద్యోగి గౌతమ్ తేజ ఉన్నట్లు గుర్తింపు ఆదివారం ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయంలో ఉండడంపై అనుమానం వ్యక్తం చేశారు గతంలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరిగిన మాట నిజమేనని, భూ కబ్జాలు - రికార్డుల మార్పిడిపై ప్రభుత్వం స్వేతపత్రం కూడా విడుదల చేసిన నేపథ్యంలో రికార్డులు దగ్ధం కావడం వెనుక కుట్ర కోణమే కనిపిస్తోందని చెప్పారు కొత్త సబ్ కలెక్టర్ బాధ్యతలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆదివారం రాత్రే సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంబవించడం, రికార్డులు కాలిపోవడం చూస్తుంటే, దీని వెనుక పెద్ద కుట్రే దాగి ఉన్నట్లు తెలుస్తోందని చెప్పారుఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, కుట్ర కోణం ఉన్నట్లు నిర్ధారణ అయితే, దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్ మాట్లాడుతూ పీలేరు మండలంలో గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో వందల కోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన నేపథ్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సంఘటన పీలేరు రెవెన్యూ కార్యాలయంలో కూడా జరిగే అవకాశాలు ఉన్నట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు కావున జిల్లా యంత్రాంగం ఈ సంఘటన దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని అన్ని రెవిన్యూ కార్యాలయాలను సి. సి.టి.వి.కెమెరాల పర్యవేక్షణలో ఉంచి భద్రత పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, సీనియర్ నాయకులు కె. గట్టప్ప, మండల కార్యవర్గ సభ్యులు తుమ్మల చంద్ర, తుమ్మల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ మరియు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి

రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జులై 23 : విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతులను జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాయల్పాడు మండలం గండబోయినపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ కు 14 ఏళ్ళ వయసులోనే గాంధీ ప్రభావం పడిందని, 15 ఏళ్ల వయసులోనే ఉద్యమంలో పాల్గొన్న ఆజాద్ ను కోర్టులో హాజరుపరచగా తన పేరు ఆజాద్ గా, తండ్రి పేరు స్వరాజ్యంగా, తల్లి పేరు భరతమాతగా చెప్పారని, 15 కొరడా దెబ్బలు భరతమాతకు జై అంటూ భరించారని తెలిపారు. తన మిత్రులు భగత్ సింగ్ సుఖ్ దేవులతో కలసి ఆజాద్ హింస మార్గంలో ఉద్యమించారన్నారు. తనని చుట్టుముట్టిన బ్రిటీష్ వారి చేతుల్లో చావకూడదని తనను తానే కాల్చుకొని ఆజాద్ అమరజీవి అయ్యారన్నారు. జాతీయోద్యమ పితగా పేరు తెచ్చుకున్న తిలక్ స్వరాజ్యం నా జన్మ హక్కు నేను దానిని పొంది తీరుతాను అని



నినదించారన్నారు. ప్రజలలో జాతీయ స్ఫూర్తిని రగులుస్తూ మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం వారిని జాతీయోద్యమం వైపు నడిపించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డి మోహన్, ఉపాధ్యాయులు మురళి, శ్రీకాంత్, కిషోర్, శేఖర్, శ్రీలత, సిలార్బి,రూప, సిరాజున్నీసా, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు ప్రకటించడం హర్షనీయం

## బిజెపి నాయకులు అన్నం సతీష్



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 23 : ఏపీ అభివృద్ధి పై బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ సమావేశాలలో తలపెట్టిన బడ్జెట్ సమావేశం లో ఏపీ రాజధాని అభివృద్ధికి 15 వేల కోట్లు రూపాయలు మంజూరు చేస్తున్నామని, అవసరమైన నిధులను మరింత మంజూరు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అభివృద్ధిలో వెనకడుగులో ఉన్న ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు ఐదు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్పడం సంతోషనియమన్నారు. సాధ్యమైనంతవరకు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అదేవిధంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారన్నారు. విశాఖ-చెన్నై ఓర్వకల్లు -బెంగళూరు పారిశ్రామిక కారిడార్ కు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని, ఉద్యోగాలు,నైపుణ్య అవకాశాలు కల్పించేందుకు పూర్తిస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రధానంగా విభజన చట్టానికి కట్టుబడి ఉండడంతో పాటు ఏపీలో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోటి మంది నిరుద్యోగులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వెళుతుందని తెలిపారు.

# జాతీయ రహదారి క్యాంప్ సిబ్బందికి బి.సి.జి. టీకాలు

## డిప్యూటీ. డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ రమేష్ బాబు



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జులై 23 : నేషనల్ హై వే అథారిటీ ఆఫ్ ఇండియా గ్రిల్ సంస్థ క్యాంప్ 28 గండబోయిన పల్లి నందు గల శిబిరంలో ఉన్న సిబ్బందికి టి.బి.ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చింతపర్తి పి. హెచ్.సి ఆధ్వర్యంలో మదనపల్లె డివిజన్ డిప్యూటీ డి.ఎమ్. హెచ్.ఓ.డాక్టర్ రమేష్ బాబు అధ్యక్షతన పెద్దల బి.సి.జి.టీకాలు రహదారి పనులు చేస్తున్న సిబ్బందికి మరియు గ్రిల్ కార్యాలయ సిబ్బందికి వేయడం జరిగింది. నిర్ధేశించిన ప్రమాణాలు ఆరు వర్గాల వారికి టీకాలు వేయడం జరిగింది. అంతకుముందు వైద్య శిబిరాన్ని డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ ప్రారంభించారు. మొత్తం 199మందికి బి.సి.జి.టీకాలు వేసి ఆన్లైన్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో చింతపర్తి పి.హెచ్.సి.వైద్యులు డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ జులేఖ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు సుధాకర్, టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి, మురళి, గ్రిల్ సంస్థఅసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్స్ రవికుమార్, రామయ్య,ప్రాజెక్ట్ మేనేజర్ సునీల్ కుమార్,సీనియర్ మేనేజర్ పాండురంగా రావు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భగవాన్ సింగ్, మరియు ఎమ్.ఎల్.హెచ్.పి లు, ఏ.ఎన్.ఎమ్ లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ భవనానికి స్థల పరిశీలన



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 23 : సమీకృత కలెక్టరేట్ భవనానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ కొనసాగుతున్న ప్రాంతం 57.17 ఎకరాల విస్తీర్ణంలో ఉందని కలెక్టర్ కు అధికారులు వివరించారు. కలెక్టరేట్ పరిధిలోని భూమికి సంబంధించిన దస్త్రాలు, మ్యాప్ లను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ భవనం 57 ఏకరాలలో విస్తరించి ఉండటంతో ఆ భూమి సరిహద్దులలో ఆయన పర్యటించారు. తదుపరి ప్యాడిసన్ పేటలో ఖాళీగా ఉన్న 54.16 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. అనంతరం మూలపాలెంలోని వైద్య కళాశాల భవనం వద్ద ఉన్న భూమిని ఆయన పరిశీలించారు. కర్లపాలెం సత్యవతి పేటలోని తాటితోపు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ రవీందర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# గొమ్ముగూడెం, లచ్చిగూడెం వరద బాధితులకు పునరావాస కార్యక్రమాలు



జంగారెడ్డిగూడెం/కుక్కునూరు,జులై 23 (రాయల్ జర్నలిజం): గోదావరి వరద ముంపు వలన కుక్కునూరు మండలంలో 21 గ్రామాలు ప్రభావిత గ్రామాలుగా గుర్తించి సహాయ చర్యలు చేపట్టడం జరిగిందని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కె. అద్దయ్య తెలిపారు. గొమ్ముగూడెం, మాధవరం పంచాయితీల్లోని వరద ప్రభావిత కుటుంబాలకోసం మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీ పునరావాస కేంద్రంలో గొమ్ముగూడెం గ్రామానికి చెందిన 250 కుటుంబాలను, లచ్చిగూడెం గ్రామంలోని 140 కుటుంబాలను సమీపంలోని గుట్టపై ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలోకి, కొండిన్యముక్తి గ్రామం నుండి 38 కుటుంబాలను, ఆర్ అండ్ ఆర్ కాలనీ మర్రిపాడులోని పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీ, మర్రిపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో ఉంటున్న వరద బాధితులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం మూడు ప్రభావిత గ్రామాలకు కూరగాయలు, పాలు, కొవ్వొత్తులు, వాటర్ ప్యాకెట్లు, బిస్కట్లు, 150 టార్పాలిన్లు పంపిణీ చేశామని మరో 500 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు. వరద బాధిత గ్రామాలకు సంబంధించిన బాధితులకు రేషన్ సరుకులను అందించే నిమిత్తం మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉంచడం జరిగిందన్నారు. లచ్చిగూడెం గ్రామస్తులు గుట్టపై ఉండుటవలన విద్యుత్ సమస్య లేకుండా జనరేటర్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన సమయంలో వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు 12 బోట్లను కూడా సిద్ధం చేశామన్నారు.

# రైతాంగాన్ని నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

***రుణమాఫీ, మద్దతు ధరల గ్యారంటీ చట్టం ప్రతిపాదనలేదు***

***ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శ***



ఏలూరు,జులై 23 (రాయల్ జర్నలిజం): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఏలూరు అన్నే భవనంలో కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడారు.రూ.48 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు కేవలం లక్ష 52వేల కోట్లు మాత్రమే కేటాయింపు చేయడం అన్యాయమన్నారు. దేశంలో 58 శాతం మంది ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయ రంగానికి కనీసంగా 10% నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. దేశంలో రైతుల కోరుకున్న విధంగా రుణమాఫీ, మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం వంటి అంశాలు ఈ కేంద్ర బడ్జెట్ లో ఎటువంటి ప్రతిపాదనలు లేకపోవడం దుర్మార్గమని విమర్శించారు. విదేశీ కార్పొరేట్ కంపెనీలకు పన్ను రాయితీలు ప్రకటించిన కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం రైతుల వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు పై ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. ఒకవైపు వ్యవసాయ రంగానికి, రైతులకు పెద్దపీట వేస్తున్నట్లుప్రచారం చేసుకుంటూ ఆచరణలో వ్యవసాయ కార్పొరేటీకరణ చర్యలు చేపడుతోందన్నారు. ఎరువుల సబ్సిడీ తగ్గించి వేశారన్నారు. నూనె గింజలు, పప్పు ధాన్యాలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధిస్తామని చెబుతూనే విదేశీ దిగుమతులపై సుంకాలను పూర్తిగా ఎత్తివేసిందన్నారు. దేశంలో ఆయిల్ పామ్, వేరుశనగ, కొబ్బరి, ప్రొద్దుతిరుగుడు తదితర పంటలు పండించే రైతులకు కనీస ధరలు రాక నష్టపోతున్నారని చెప్పారు. వ్యవసాయ ఉత్పాదకత పెంచుతామని మాటలు చెప్పడం ఆచరణ శూన్యమన్నారు. భూసంస్కరణలు చేపడతామని చెబుతూ అన్ని భూములకు ఆధార్, భూ మ్యాప్ లు డిజిటలైజేషన్, భూ సర్వేల పేరుతో రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు నీతి అయోగ్ ప్రతిపాదించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి చట్టాలు అమలకు ప్రతిపాదనలు చేయడం తగదన్నారు.ఇది కార్పొరేట్ కంపెనీలు అనుకూల బడ్జెట్ అని చెప్పారు. కౌలు రైతులను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ప్రత్యేకంగా ఆదుకునేందుకు నిధులు కేటాయింపు లేవన్నారు. కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి కనీసంగా 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, రైతుల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక కేంద్ర బడ్జెట్ పై రైతాంగం నిరసన వ్యక్తం చేయాలని కోరారు.

# వికసిత భారత్ బడ్జెట్ కాదు పూర్తి కెడి బడ్జెట్



రాయల్ జర్నలిజం రాయచోటి జూలై 23: 2024-25 సం.కు సంబంధించి 48 లక్షల కోట్ల బడ్జెట్టులో వ్యవసాయం అనుబంధ రంగాలకు కేటాయించింది 1.52 లక్షల కోట్లు మాత్రమే.ఇప్పటికీ 65శాతం జనాభాకు ఐతుకు తెరువు ఇస్తున్నది వ్యవసాయ రంగం మాత్రమే.కానీ కేటాయింపులు నామ మాత్రం.పైగా 1.52లక్షల కేటాయింపులో అనుబంధ రంగాలైన అదవులు పర్యావరణాలు చేరి వున్నాయి.వాటికి పోను వ్యవసాయ రంగానికి మిగిలేది మరీ నామమాత్రం.ఆర్థిక మంత్రి నిర్మల తన బడ్జెట్ ప్రసంగంలో స్వామినాథన్ ఫార్ములా స్ఫురించేలా కనీస మద్దత్తు రేటు గతం కంటే సగం పైగా పెంచినట్లు స్వంత డబ్బా వాయించుకున్నారు.అసలు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఊసే లేదు.ఢిల్లీ రైతు ఉద్యమ విరమణ సమయములో ఇచ్చిన హామీల అమలు ప్రస్తావన లేదు.కనీస మద్దత్తు రేటుకు చట్టబద్ధత కల్పన మాట లేదు.గత నాలుగేళ్లుగా దేశ వ్యాప్తంగా వ్యవసాయరంగములో ఆత్మహత్యలకు పాల్పడిన 4లక్షల మంది రైతన్నలకు కనీస సానుభూతి ఆర్థిక సహాయం ప్రకటన లేదు.అసలు మోడీ ఘనంగా చెప్పుకుంటున్న కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతుకు ఇస్తున్న ఏడాదికి 6 వేల రూ. లను ఏమాత్రం పెంచిన మాట చెప్ప లేదు.5లక్షల లోపు పంట రుణాలపై ప్రస్తుతం వసూలు చేస్తున్న 7శాతం వడ్డీ తగ్గింపు చెప్ప లేదు.రైతులకు వృద్ధాప్య పెన్షన్ పథక ప్రకటన లేదు.ఏ విధంగా చూసినా బడ్జెట్టు కేటాయింపులు చూస్తే మోడీ రైతు వ్యతిరేకి అని అనటం సబబే.బడ్జెట్టు మొత్తముగా చూస్తే ఆంధ్ర బీహార్ లకు కేటాయించిన కేటాయింపులను బట్టి ఆంధ్రా బీహార్ ల "అచ్చే దిన్ బడ్జెట్టు"గా వ్యాఖ్యలు విన వస్తాయి.కానీ ఇస్తానన్న "ప్రత్యేక శ్రేణి హోదా" వాగ్దానాన్ని మరిపించ మోడీ చేసిన మోసపూరిత చర్య ఇది.అసలు కేంద్ర కేటాయింపుల్లో రాష్ట్ర వాటా చేర్చాలివుందా లేదా వుంటే రాష్ట్రం వాటా ఎంత అనేది రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. ప్రత్యేక హోదా ప్రకారమైతే 10 శాతం మాత్రమే రాష్ట్రం భరించాలి.మామూలుగా ఐతే 30 నుండి 40 శాతం వరకు రాష్ట్రాలు భరించాలి.బడ్జెట్టులో అన్ని రాష్ట్రాల అవసరాలు తీర్చే అభివృద్ధికి తోడ్పడే విధంగా కేటాంపులు లేవు.ఇప్పటికీ దేశాభివృద్ధికి కీలకంగా తోడ్పడుతున్న వ్యవసాయరంగ పరిరక్షణకు స్వామినాధన్ కమీషన్ సిఫారసుల ప్రకారం నిధుల కేటాయింపు లేవు.అసలు వ్యవసాయ రంగాభివృద్ధి లేకుండా దేశాభివృద్ధి సాధ్యమవుతుందా ఎక్కడైనా? కడప ఉక్కు ఊసే లేదు కడప బెంగుళూరు రైల్వే అభివృద్ధి కి నిధులు లేవు.ఎలా చూసినా కెడి మోడీ బడ్జెట్టు"వికసిత్ భారత్ బడ్జెట్ కాదు.ఎన్ డీ ఏ ప్రభుత్వ రక్షిత్ బడ్జెట్" మాత్రమే.

# త్వరితగతిన అర్జీదారులకు న్యాయం చేయండి..

భీమవరం,జులై 23 (రాయల్ జర్నలిజం ):ప్రజల సమస్యలకు త్వరితగతిన పూర్తి పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండీ వచ్చిన ప్రజల నుండి ఎస్పీ 10 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల యొక్క ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, జాబ్ మోసాలు మరియు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు.

# ఏపీకి ఊపిరి పోసిన కేంద్ర బడ్జెట్: తోట సీతారామలక్ష్మి



భీమవరం,జులై 23 (రాయల్ జర్నలిజం): కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా పునర్ నిర్మాణానికి రాజధాని అమరావతికి 15 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి పోలవరం ప్రాజెక్ట్ కు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి నిర్మాణపు ఖర్చును కేంద్ర భరిస్తుందని ప్రకటించినందుకు మాజీ రాజ్యసభ సభ్యురాలు టిడిపి పోలిట్ బ్యూరో రాష్ట్ర సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి హర్షం ప్రకటించారు.వైసీపీ నిరంకుశ పాలనతో తిరోగమనంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఊపిరి పోసిన ఎన్డీఏ ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు దశలవారీగా నిధుల కేటాయింపు, విశాఖ–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం, విభజన చట్టంలోని వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామని రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు కేటాయించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో అత్యధిక ఆర్థిక సహాయాన్ని పొందడంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రముఖ పాత్ర వహించారని తెలియజేస్తూ ఎన్డీఏ ప్రభుత్వ నాయకులకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 26వ తేదీన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

ఏలూరు,జులై 23 (రాయల్ జర్నలిజం): ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్., ఆధ్వర్యంలో ఈనెల 26 వ తారీ శుక్రవారం ఏలూరు డివిజన్ పరిధిలోని ఏలూరు రూరల్ సబ్ డివిజన్ కార్యాలయములో (బాలయోగి సైన్సు పార్కు, అశోక్ నగర్ సబ్ స్టేషన్ వద్ద) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జెపిబి నటరాజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ ఈ అవకాశమును వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందవలసినదిగా కోరారు. ఈ సమావేశానికి కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెస్సల్ ఫోరమ్ చైర్ పర్సన్ డా. బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు వి. జనార్ధన రావు, ఆర్థిక సభ్యులు యమ్. శ్రీనివాస్, స్వతంత్ర్య సభ్యులు డా. ఆర్. సురేంద్ర కుమార్ హాజరవుతారని కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెస్సల్ ఫోరమ్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.


# గోదావరి వరద సహాయక చర్యల్లో అధికార్లు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలి

***ఎక్కడ లోటు కనపడినా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది బాధ్యత వహించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి***



ఆచంట,జులై 23 (రాయల్ జర్నలిజం ): మంగళవారం ఆచంట మండలం వశిష్ట గోదావరి వరద ఉధృతి, పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అనంతరం స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, పోలీసు, విద్యుత్తు, వైద్యఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూయస్, అగ్నిమాపక, పశు సంవర్ధక, మత్స్య, తదితర శాఖల అధికారులతో వరదలు కారణంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గోదావరి వరద ఇంకా ఉధృతంగా కొనసాగుతున్న దృష్ట్యా అధికారులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లంక గ్రామాల ప్రజలకు భోజన, వసతులు, త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పశువులు నష్టం జరగకుండా, సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడాలన్నారు. ఏటిగట్లు బలహీనంగా ఉన్నచోట ఇసుక బస్తాలు, సర్వే బాధులు, వెదురు తడికెలు, తదితర సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గోదావరి ఏటిగట్టు పటిష్టతకు నిరంతరం పరిశీలన చేసుకోవాలని, బలహీనత ఉన్నచోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కన్జర్వెన్సీ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. మంచి కండిషన్ లో ఉన్న బోట్లు, గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్తు అంతరాయం కలగకుండా, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వరద పూర్తి అదుపులోకి వచ్చిన తర్వాత అంటువ్యాధులు ప్రబల కుండా వైద్యఆరోగ్య శాఖ అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు, బెడ్ రెస్టు పేషెంట్లు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి లో జాయిన్ చేయాలని, ఇంకా ఒకటి, రెండు కేసులు ఎక్కడయినా ఉన్నట్లయితే వెనువెంటనే తరలించాలని ఆమె ఆదేశించారు. అవసరం ఉన్న చోట అన్ని మందులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, చక్కని వైద్య సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా పాము కాటు, కుక్క కాటు మందులు తప్పనిసరిగా ఉండాలన్నారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి బ్లీచింగు, క్లోరినేషన్ చేయాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఫ్లడ్ ప్రత్యేక అధికారి బి. పిచ్చయ్య, తహాశీల్దారు ఐ.పి.శెట్టి, యంపిడివో పి.నరసింహా ప్రసాదు, వివిధ శాఖ మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాముడు యువ సేన ఆధ్వర్యంలో రక్తదానం



రాయల్ జర్నలిజం రాయచోటి జూలై 23: రాయచోటి పట్టణం లో మంజునాథ్ హాస్పిటల్ లో రాయచోటి కి చెందిన 25సం గర్భిని స్త్రీ హాస్పిటల్ చేరారు అకస్మాత్తుగా రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వెంటనే రాయచోటి రాముడు యువ సేన వ్యవస్థాపకుడు ఆవుల బిందు రెడ్డి ను ఆమె బంధువులు సంప్రదించడంతో వెంటనే మా మిత్రుడు వినోద్ నీ పిలిపించి O +ve రక్తం అందజేశారు దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పినట్లు వ్యవస్థాపకుడు ఆవుల బిందు రెడ్డి తెలిపారు తాము రక్తం అవసరమైన వారికి అన్నివేళలా ముందుండి తమ సంస్థ ద్వారా వీలైనంతవరకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు రక్తదానం ప్రాణదానం తో సమానం అని యువకులు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందని ఈ విషయం గమనించి యువకులు రక్తదానం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో నరేష్ దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆంగ్లేయులకు సింహస్వప్నం ఆజాద్

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 23 : బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించి, వారికి సింహ స్వప్నం గా చంద్రశేఖర్ ఆజాద్ మారారని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ 118 వ జయంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిసి సాయిబాబు మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడు ఆయన అని తెలిపారు. లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారన్నారు . ఆయన త్యాగం నిరుపమానమైనది. ఆయన రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేనిదని తెలిపారు. ఆంగ్లేయుల చేతికి చిక్క కూడదనే ఆలోచనతో, చివరకు బ్రిటిష్ పోలీసులు చుట్టుముట్టగా తనను తాను పిస్తోల్ తో కాల్చుకొని ఆజాద్ అమరుడయ్యారన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి (2) దేవరకొండ ప్రసాదరావు, న్యాయవాదులు జమృద్ భాష, టీ భాస్కర్ రావు, కోర్నేయలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరము

రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 23 : రామసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాల నందు బుధువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వాసవి క్లబ్ వనిత రామసముద్రం ఆర్యవైశ్యులు రామసముద్రం వారి సహకారంతో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి తిరుపతి మధురై అరవింద కంటి ఆసుపత్రి శాఖ వారి సౌజన్యం లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్యుల సంఘం వారు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కంటి శిబిరానికి వచ్చే ప్రజలు రావాలి ఏ రోజు ఉచిత కంటి శాస్త్ర చికిత్స కు ఎంపికైన వారికి తిరుపతి హాస్పిటల్ కి తీసుకొని వెళ్లెదురు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత ఆర్యవైశ్యుల సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పక్షోత్సవ కార్యక్రమాలు ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి మునిస్వామి



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 23 : పారిశుద్ధ్య పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు రామసముద్రం మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల నందు కాలువలు శుభ్రపరచుట, ట్యాంక్ క్లీనింగ్ చేసి బ్లీచింగ్ కలుపుట ,పైప్ లైన్ల లీకేజీ రిపేర్ చేయుట , తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలను మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టి డయేరియా ,మలేరియా , డెంగ్యూ వంటి రోగాలు రాకుండా ప్రజలందరూ శ్రద్ధ వహించాలని , నీటిని వేడిచేసి చల్లార్చి తాగాలని, దోమతెరలు వాడాలని ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలన్న ఈవోఆర్డి దిలీప్ కుమార్ ఆదేశాల మేరకు చెంబకూరు గ్రామపంచాయతీలోని పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ ఆధ్వర్యంలో పలు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ గీజరే ముగ్గురి మృతికి కారణం!



హైదరాబాద్ : సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీలో ఆదివారం బాత్రూంలో తల్లి, తండ్రి, కుమారుడు మృతి చెందడానికి గ్యాస్ గీజరే కారణమని భావిస్తున్నారు. అందులోని విషవాయువు కార్బన్ మోనాక్సైడ్‌ను పీల్చినందునే ముగ్గురు మరణించి ఉంటారని వైద్యుల ప్రాథమిక నిర్ధారణలో తేలిందని సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. సిగ్నోడ్ ట్రాన్సిస్ట్ ప్యాకింగ్ సొల్యూషన్స్ సంస్థలో బిజినెస్ హెడ్‌గా పనిచేసే ఆర్.వెంకటేష్(59), ఆయన భార్య మాధవి(52), కుమారుడు హరికృష్ణ(25).. జెక్ కాలనీలోని అకృతి ప్రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లోని తమ ఫ్లాట్ బాత్రూంలో ఆదివారం ఉదయం మృతి చెందిన విషయం తెలిసిందే. మానసిక స్థితి సరిగాలేని కుమారుడు హరికృష్ణకు స్నానం చేయించేందుకు బాత్రూంలోకి వెళ్లినప్పుడు ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో పక్క ఫ్లాట్‌కు చెందిన వారు ఊరెళ్తుండగా.. ఈ ముగ్గురు వీడ్కోలు చెప్పారు. తర్వాత కొన్ని నిమిషాలకే కుమారుడికి స్నానం చేయించడానికి తల్లిదండ్రులిద్దరూ బాత్రూంలోకి వెళ్లి తలుపులు పెట్టారు. గీజర్ నుంచి విడుదలైన కార్బన్ మోనాక్సైడ్ పీల్చడంతో ఆ ముగ్గురూ స్పృహతప్పి క్షణాల్లోనే మరణించినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. పోస్టుమార్టం నివేదిక అందిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

# తెలంగాణలో మరో బాంబు పేల్చిన బీజేపీ ఎమ్మెల్యే, మరో భారీ కుంభకోణం వెలుగులోకి



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే మంత్రులు, రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను బయటకు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌లోని మంత్రులు, ఎమ్మెల్యేలు కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపిస్తున్న మహేశ్వర్ రెడ్డి తాజాగా మరో సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు చేశారు.

**భారీ కుంభకోణం**

దేశంలోనే భారీ అవినీతి కుంభకోణం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేశారని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న మీడియా హాల్‌లో సోమవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశంలో భారీ అవినీతి కుంభకోణంలో తెలంగాణ మంత్రి ఉన్నారు. యూరో ఎక్సిమ్ బ్యాంకు, చట్టాలకు సంబంధం లేని ఫైనాన్స్ కంపెనీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు ద్వారా గ్యారెంటీలు రూ.400 కోట్లకు గ్యారెంటీలు ఇచ్చేలా ఆర్‌బీఐ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నాయి. సర్పంచ్‌లకు బిల్లులు రావు కానీ మంత్రి పొంగులేటి రూ.వందల కోట్ల చెల్లింపులు జరుగుతాయి. పొంగులేటికి రూ.వందల కోట్ల బిల్లులు క్లియర్ అవుతున్నాయి' అని మహేశ్వర్ రెడ్డి వివరించారు. 'ఈ కంపెనీకి చెందిన కుంభకోణం ఇది. ఇలాంటి కుంభకోణంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రికి అనర్హుడు' అని మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఇంకా చాలా ఉన్నాయి. వరుసగా బయట పెడుతా' అని పేర్కొన్నారు. నకిలీ ధృవపత్రాలతో రూ.వేల కోట్ల కాంట్రాక్టులు తీసుకుంటున్నారు. ప్రభుత్వాన్ని, చట్టాలను మోసం చేస్తున్నారు. వీటిపై ఎంత పెద్దవారున్నా న్యాయ విచారణ చేయాల్సిందే. సీబీఐ విచారణ జరిపించాల్సిందే. దేశ చట్టాలను అతిక్రమిస్తున్న వారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందే' అని స్పష్టం చేశారు.

**అన్నింటా పోరాటం**

'నాలుగు వందల మంది కాంట్రాక్టర్లు ఈ విధంగా మోసపూరితమైన వ్యవస్థ నడుస్తుంది. ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలి. బ్యాంకు గ్యారంటీ జెన్యూన్ అని చెపుతుంది ఎస్‌బీఐ ఏ అధికారంతో ఇచ్చింది' అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఇవ్వకపోతే నకిలీవి సృష్టించారా విచారణ చేయాలని కోరారు. గ్యారెంటీ ఇస్తూనే ఏమైనా జరిగితే తమకు సంబంధం లేదంటూ పేర్కొనడంలో అంతర్యమేమిటని సందేహాలు వ్యక్తం చేశారు. ఇవే కాదు మహిళలు, విద్యార్థులు, రైతులు, ప్రజల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతామని హెచ్చరించారు.

# ఒకే జిల్లాకు ఆ ఐఏఎస్, ఐపీఎస్‌లు



అమరావతి : వీరిరువురూ భార్యా భర్తలు. ఒకరు ఐఏఎస్, ఒకరు ఐపీఎస్. ఇద్దరూ ఒకే చోట ఇంజనీరింగ్ చదివారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో (ఐఐటీ) ఖరగ్‌పూర్ అంటే తెలియని వారు ఉండరు. ఒకరిది తెలంగాణ, మరొకరిది ఆంధ్రప్రదేశ్. ఒకరికి వడిస్సా కేడర్ రాగా మరొకరికి ఏపీ కేడర్ వచ్చింది. ఇరువురూ ఇష్టపడి పెళ్లి చేసుకున్నారు. గత సంవత్సరం చివర్లో వివాహం జరిగింది. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ అధికారులుగా పనిచేస్తున్నారు. వీరి ప్రత్యేకత ఏమిటి? ఎందుకు వీరి గురించి చెప్పాల్సి వస్తోంది. కొమ్మిన ప్రతాప్ శివ కిశోర్ 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. నెల్లూరు జిల్లా వరిపాడు మండలం చుంచులూరు గ్రామానికి చెందిన వారు. చుంచులూరు జిల్లా పరిషత్ హైస్కూలులో ఒకటి నుంచి 8వ తరగతి వరకు చదువుకున్నారు. నెల్లూరు జిల్లా కృష్ణాపురంలోని జవహర్ నవోదయ స్కూల్లో 9,10 తరగతులు చవివారు. నెల్లూరులోని నారాయణ కాలేజీలో ఇంటర్ చదువు పూర్తిచేసి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేశారు. (బయో టెక్నాలజీ, బయో కెమికల్ ఇంజనీరింగ్) ఇంజనీరింగ్ పూర్తి కాగానే సివిల్స్ రాశారు. రెండు సార్లు సివిల్స్ రాలేదు. మూడో సారి పట్టుదలతో సాధించారు. 153వ ర్యాంకు సాధించి ఐపీఎస్ తీసుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తిచేసిన వెంటనే బెంగళూరులోని బోచ్ సెంటర్‌లో సీనియర్ సైంటిస్ట్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌లో 4 సంవత్సరాల 2నెలలు పనిచేశారు. రీసెర్చ్ కన్సల్‌టెంట్, స్టూడెంట్ అడ్వయిజర్‌గా పనిచేశారు. ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. 2018లో హైదరాబాద్ సర్ధార్ వల్లభాయ్ పటేల్ అకాడమిలో శిక్షణ పూర్తిచేసుకుని కర్నూలు జిల్లాలో మొదట ఉద్యోగ ట్రైనింగ్ పూర్తి చేశారు. ఎమ్మిగనూరులోని పోలీస్ స్టేషన్ నుంచి ఆయన ఐపీఎస్ ప్రస్థానం ప్రారంభమైంది. మొదట అక్కడే రికార్డుల పరిశీలన జరిగింది. తండ్రి కొమ్మి నారాయణ, తల్లి నిర్మల హృదయ్ ప్రశాంతి. తండ్రి ఉపాధ్యాయునిగా పనిచేశారు. తల్లి గృహిణి. పెద్దిటి ధాత్రిరెడ్డి. ఈమె మొదట ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామంలో జన్మించారు. 2019లో ఐపీఎస్ సాధించి ఖమ్మం జిల్లాలో పనిచేశారు. ఆ తరువాత ఐఏఎస్ సాధించాలనే పట్టుదలతో మళ్లీ పరీక్ష రాసి సివిల్స్‌లో 46వ ర్యాంకు సాధించారు. 2020 అక్టోబరులో సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఒడిస్సా కేడర్‌కు ఎంపిక కాగా అక్కడి నుంచి 2023లో ఏపీ కేడర్‌కు బదిలీ అయ్యారు. మొదటి సారిగా పాడేరు సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2001 నుంచి హైదరాబాద్‌లోని జోసఫ్ పబ్లిక్ స్కూలులో చదివారు. 2019 నుంచి 2011 వరకు ఎస్‌టీ ప్యాట్రిక్స్ జూనియర్ కాలేజీలో చదివారు. 2011 నుంచి 2015వరకు ఖరగ్‌పూర్ ఐఐటీలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేశారు. 2021 జూన్ 19న తల్లి చనిపోయింది. 43 రోజుల పాటు కరోనా పోరాటం చేసి మృతి చెందారు. క్యాన్సర్‌ను జయించినప్పటికీ కరోనాను మాత్రం ఎదుర్కోలేక పోయింది. తల్లి పేరు పి సుశీల. తండ్రి కృష్ణారెడ్డి. తల్లి ఆదర్శాలైన దయ, సానుభూతితో తనలో ఉన్నట్లు పలు చోట్ల చెప్పారు. ఎందుకు వీరికి ఇంత క్రేజ్‌కెపిఎస్ కిశోర్, పి ధాత్రిరెడ్డిలు భార్యా భర్తలు, భర్త ఐపీఎస్, భార్య ఐఏఎస్. భార్య కూడా మొదట ఐపీఎస్ సాధించి ఆ తరువాత ఐఏఎస్ సాధించారు. ఇరువురూ మొదట ఏపీలో అల్లూరి సీతారామరాజు జిల్లా అయిన పాడేరులో ధాత్రి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. చింతపల్లి ఏఎస్పీగా కిశోర్ బాధ్యతలు స్వీకరించారు. గత ప్రభుత్వంలో వీరు ఏజెన్సీ ఏరియాలో గొప్పగా పనిచేశారనే పేరు సంపాదించారు. ఇరువురికి సేవ చేయాలనే ఆలోచన ఉంది. అప్పటికే వీరిరువురికీ వివాహమైంది. భార్యా భర్తలు కావడం వల్ల ఎక్కడికైనా వెళ్లేందుకు వెనుకాడే వారు కాదు. చింతపల్లి, పాడేరు రెండు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు. ఇక్కడ గిరిజనులు కేవలం అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఇక్కడి పిల్లలకు, ప్రతి ఒక్కరికి విద్య అందేలా వీరిద్దరు చర్యలు తీసుకున్నారు. పిల్లలను పాఠశాలలకు తప్పనిసరిగా పంపించే విధంగా తల్లిదండ్రులను ఒప్పించడంలో సక్సెస్ అయ్యారు. ప్రభుత్వ వైద్యం సకాలంలో అందుతుందా లేదా అనే దానిపై నిత్యం తెలుసుకునే వారు. వైద్య సిబ్బందిపై ఏ చిన్న ఇబ్బంది ఉన్నా దానిని సరిదిద్దే వారు. ధాత్రి చదువుకునే రోజుల్లోనే సేవా కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి పెట్టే వారు. 2016లో ఆమె ఆధ్వర్యంలో ఫీడ్ ఇండియా అనే ఎన్‌జీవోను స్థాపించారు. హైదరాబాద్‌లోని హోటల్స్‌లో మిగిలి పోయిన ఆహారాన్ని సేకరించి ఆహారం అందని నిరుపేదలకు పంచి పెట్టేవారు. ఇలా స్వచ్ఛంద సంస్థల సహకారంతో కూడా ఏజెన్సీలోని గిరిజనుల బాగోగులు చూసే వారు. వీరిపై గిరిజనులు కూడా అంతేవిధంగా అభిమానం పెంచుకున్నారు. ఇద్దరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకున్నవారే. ఇద్దరూ గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన నేపథ్యం ఉంది. ఆ మూలాలు మరిచిపోలేదు. సివిల్ సర్వెంట్లుగా ఉన్నప్పటికీ ఎవరి వద్దకైన చొచ్చుకొని పోయే మనస్థత్వం ఉన్న వారు కావడం విశేషం. ఇద్దరిలో అహంకారం ఏ కోశాన కనించదు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి వీరిరువురిని టీడీపీ ప్రభుత్వం ఏలూరు జిల్లాకు బదిలీ చేసింది. ఏలూరు ఎస్పీగా కేపీఎస్ కిశోర్, ఏలూరు జాయింట్ కలెక్టరుగా పెద్దిటి ధాత్రిరెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వరదలు బీభత్సాన్ని సృష్టించాయి. ఇరువురు కలిసి పలు ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. పాఠశాలలు, గ్రామాల్లో అధికారులు తీసుకోవలసిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలి, వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అనే విషయాలను కిషోర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వివిరంగా చెబుతూ పలువురి మన్ననలను పొందారు. ఇంజనీరింగ్ చదివినందు వల్ల ఇరువురికి కంప్యూటర్ నాలెడ్జిపై పూర్తి అవగాహన ఉంది. ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్ వంటి సామాజిక మాధ్యమాల్లో చాలా యాక్టివ్‌గా ఉంటారు. ధాత్రి ప్రధానంగా తన స్నేహితులు, తాను మరిచిపోలేని సంఘటనలు, ప్రకృతిలో వైవిధ్య భరితమైన ఫొటోలు ఎక్కువగా షేర్ చేస్తూ అందుకు సంధించిన వివిరాలను పోస్టు చేస్తుంటారు. ఈ వివరాలు పరిశోధక విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉంటాయి. ఏమైనా ఇద్దరు అధికారులు ఏపీలో ఒకే జిల్లాలో పని చేయడం అందరి మన్ననలు పొందడం అభినందనీయమని చెప్పొచ్చు.

# సింహాన్ని ఒక్క కిక్కుతో చంపేసేంత బలం.. కానీ తనను తాను పూడ్చి పెట్టుకుంటున్న పక్షి.. ఎందుకంటే?



అమరావతి : ఆస్ట్రిచ్.. పక్షులన్నింటిలోనూ ఎత్తైనది, బరువైనది కూడా. కానీ వాటి తల మాత్రం చాలా చిన్నగా ఉంటుంది. శత్రువల నుంచి తమను తాము కాపాడుకునేందుకు సహాయపడే ఫీచర్స్‌ను కలిగి ఉంటుంది. ఒక్క కిక్కుతో సింహాన్ని కూడా చంపేంత బలం కలిగిన ఈ నిప్పుకోడి.. ఇసుకలో తమ తలను తావే పూడ్చుకుంటాయనే ప్రచారం ఉంది. కానీ ఇదంతా అవాస్తవమని చెప్తున్నారు పరిశోధకులు. నిజానికి ఏదైనా ఆపద తలెత్తినప్పుడు ఎనిమీ నుంచి బయటపడేందుకు ఇలా భూమి మీద పడుకుంటాయి. ఉపరితలంపై మెడను పొడవుగా స్ట్రెచ్ చేస్తాయి. ఈకలను ఆ గ్రౌండ్ కలర్‌కు తగినట్లుగా మార్చుకుంటాయి. ఇది కాస్త ఆస్ట్రిచ్ తనను తాను పూడ్చుకున్నట్లుగా కనిపిస్తుంది. కానీ ఇదంతా అపోహ అని చెప్తున్నారు ఎక్స్‌పర్ట్స్. ఇదొక ఆప్టికల్ ఇల్యూజన్ అని అంటున్నారు. ఎందుకంటే భూమిలో లేదా ఇసుకలో అలా తల దూర్చినట్లయితే.. అవి శ్వాస తీసుకోలేవని చెప్తున్నారు. ఇసుకలో గుంతలు తవ్వి అందులో గుడ్లు పెట్టే ఆస్ట్రిచ్.. రోజులో కొన్నిసార్లు వాటిలోకి తలదూర్చి గుడ్లను టర్న్ చేస్తుంటాయి. అలాంటప్పుడు తల ఇసుకలోపలికి పోయినట్లు కనిపిస్తుంది. కాబట్టి దీనిపై కొన్ని సామెతలు కూడా ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయ్యాయి. సమస్యలు ఎదురైనప్పుడు తప్పించుకునే పరిస్థితిలో వీటిని వాడుతుండగా.. అసలు నిజం అది కాదని చెప్తున్నారు శాస్త్రవేత్తలు. ఇక క్యామెల్ బర్డ్‌గా కూడా పిలవబడే నిప్పుకోడి.. పొడవైన మెడ, పెద్ద కళ్లు, లాంగ్ ఐ ల్యాషెస్ కలిగి ఉంటాయి. ఒంటెల మాదిరిగానే అధిక ఉష్ణోగ్రతలను తట్టుకుంటూ కొన్ని రోజులపాటు నీళ్లు లేకపోయినా జీవించగలవు.

# నరసాపురం ఎంపీడీవో మృతి.. డెడ్ బాడీ గుర్తింపు



నరసాపురం : ఎంపీడీవో వెంకట రమణరావు మృతి చెందారు. ఏలూరు కాలువలో ఆయన మృతదేహాన్ని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. ఈ నెల 15న అదృశ్యమైన ఆయన కోసం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు గాలించారు. 16 నుంచి ఏలూరు కాలువలో గాలించగా మంగళవారం ఉదయం వెంకట రమణరావు మృతదేహం లభ్యమైంది. విజయవాడ కానూరు మహదేవపురానికి చెందిన వెంకట రమణరావు నరసాపురంలో ఎంపీడీవోగా పని చేశారు. ఈ నెల 10 నుంచి 20 వరకు సెలవులు పెట్టి కానూరు వెళ్లారు. మచిలీపట్నంలో పని ఉందని చెప్పి ఈ నెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లారు. అప్పటి నుంచి రమణారావు మళ్లీ ఇంటికి తిరిగి వెళ్లలేదు. రమణరావు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 16న కుటుంబ సభ్యులకు ఫోన్ మెసేజ్ పంపారు. తాను పుట్టిన రోజే చనిపోయే రోజు అని అందరూ జాగ్రత్త అంటూ కుటుంబ సభ్యులకు రమణరావు మెసేజ్ పంపారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు రమణరావు వాహనం మచిలీపట్నంలో ఉన్నట్లు గుర్తించారు. విజయవాడ, మచిలీపట్నంలో గాలించారు. విజయవాడ మధురానగర్ ఏలూరు కాలువ వద్ద ఆయన మొబైల్ ఫోన్ సిగ్నల్ కట్ అయినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కాలువలో గాలించారు. చివరకు రమణరావు డెడ్ బాడీని గుర్తించారు.

# తుంగభద్రకు పోటెత్తిన భారీ వరద.. గేట్లు ఎత్తివేత



అమరావతి : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.. దీంతో.. తుంగభద్ర జలాశయానికి భారీ వరద పోటెత్తింది. పూర్తి స్థాయి నీటి మట్టం 1633 అడుగులు కాగా.. ఇప్పటికే తుంగభద్ర నీటి మట్టం 1628.09 అడుగులకు చేరింది.. ఇక, ఇన్ ఫ్లో రూపంలో 1,01,993 క్యూసెక్కుల నీరు వచ్చి తుంగభద్ర డ్యామ్‌లో చేరుతోంది.. దీంతో.. అప్రమత్తమైన అధికారులు.. ప్రాజెక్టులోని 3 గేట్ల ద్వారా దిగవకు నీటిని విడుదల చేస్తున్నారు.. దీంతో.. తుంగభద్ర జలాశయం నుంచి 7,744 క్యూ సెక్కుల నీరు ఔట్‌ఫ్లో రూపంలో దిగివ ప్రాంతానికి వెళ్లిపోతోంది.. మరోవైపు.. తుంగభద్ర పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 87.056 టీఎంసీలుగా ఉందని అధికారులు చెబుతున్నారు.. ఇక, తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డ్యామ్ అధికారులు హెచ్చరించారు.. ఎగవ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద ప్రవాహం కొనసాగుతోన్న నేపథ్యంలో.. ప్రాజెక్టులోని మరికొన్ని గేట్లను కూడా ఎత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో.. హస్‌పేట బళ్లారితో పాటు కర్నూలు జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.. నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. కృష్ణా నది ఉపనదిగా ఉన్న తుంగభద్ర డ్యాం గేట్లు తెరవడంతో.. కృష్ణా నదిలోకి వరద పోటెత్తింది.. దీంతో.. దిగువన ఉన్న శ్రీశైలం డ్యామ్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. ఈ నేపథ్యంలో.. శ్రీశైలం డ్యామ్ మరింత వేగంగా నిండే అవకాశాలు ఉన్నాయి.

# 'నాకదే అనిపిస్తోంది'.. మదనపల్లె ఘటనపై డీజీపీ



మదనపల్లె : సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇది యాక్సిడెంటా లేదా ఇన్సిడెంటా? అన్న అనుమానాలు ప్రతి ఒక్కరి నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇదే అనుమానాన్ని వ్యక్తపరిచిన సీఎం.. వెంటనే అక్కడకు వెళ్లిన విచారణను వేగవంతం చేసిన త్వరితగతిన అప్‌డేట్ ఇవ్వాలని డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. సీఎం ఆదేశాల మేరకు అక్కడకు చేరుకున్న డీజీపీ.. తాజాగా ఈ ప్రమాదంపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఆయన చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ప్రజల్లో ఉన్న అనుమానాలు మరింత అధికం చేశాయి. మదనపల్లెలో జరిగింది ప్రమాదంలా తనకు అనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన తర్వాతే తాను ఈ అభిప్రాయానికి వచ్చానని ఆయన చెప్పుకొచ్చారు.

**'కావాలని చేసినట్లే అనిపిస్తోంది'**

"ఆదివారం(జులై 21) రాత్రి సుమారు 11:30 గంటలకు ఆర్డీఓ ఆఫీసులో అగ్నిప్రమాదం జరిగింది. ఘటన స్థలాన్ని మూడు గంటల పాటు పరిశీలించిన తర్వాత ఇది యాక్సిడెంట్ కాదన్న నిర్ణయానికి వచ్చాం. 22ఏ భూముల రికార్డులు ఉన్న గదిలో మంటలు రాజుకున్నాయి. కీలక దస్త్రాలున్న గదిలోనే ఈ ఘటన జరిగడాన్ని అనుమానిస్తున్నాం. ఘటన సమాచారం ఆర్డీఓకు తెలిసింది. కానీ ఆయన సమాచారన్ని కలెక్టర్‌కు అందించలేదు. ఘటన విషయం తెలుసుకున్న సీఐ కూడా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇవ్వకపోవడం అనుమానంగా ఉంది. ఈ ఘటనలో రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికరుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఆఫీసులో షార్ట్ సర్క్యూట్ జరగడానికి ఆస్కారమే లేదని విచారణలో తేటతెల్లమయింది. ఒక్కడ ఓల్టేజ్‌లో కూడా తేడాలు రాలేదని అధికారులు చెప్తున్నారు. ఇదే విషయాన్ని ఫోరెన్సిక్ వాళు చెప్తున్నారు" అని తిరుమలరావు వివరించారు.

**కిటికీ బయట అగ్గిపుల్లలు**

"ఆర్డీఓ కార్యాలయం కిటికీ బయట అగ్గిపుల్లలు కనిపించాయి. కార్యాలయం బయట కూడా కొన్ని ఫైళ్లు దగ్ధమయ్యాయి. ఇవన్నె అనుమాలను మరింత పెంచుతున్నాయి. ఇటీవల సాక్ష్యాలను నాశనం చేసే ఘటనలు కొన్ని జరిగాయి. ఈ నేపథ్యంలో ఆ దిశగా కూడా దర్యాప్తును పరుగులు పెట్టిస్తున్నాం. ఈ కేసు దర్యాప్తుకు 10 బృందాలు ఏర్పాటు చేశాం. ఈ కేసును సీఐడీకి బదిలీ చేయడంపై మంగళవారం లేదా బుధవారం నిర్ణయం తీసుకుంటాం. ఇది యాక్సిడెంటా లేదా కుట్రేనా అనేది విచారణలో తేలుస్తాం" అని వెల్లడించారాయన. ఈ అంశంపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నందున పోలీసు శాఖ కూడా దీనిని చాలా తీవ్రంగా భావిస్తోందని చెప్పారు.

**అందుకే ఆలస్యమా!**

ఈ నేపథ్యంలోనే మదనపల్లె ఆర్డీఓ కార్యాలయానికి వెనకనే ఫైర్ సర్వీస్ కార్యాలయం ఉంది. కానీ ప్రమాదం జరిగి అన్ని ఫైళ్లు కాలే వరకు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకోలేదు. దీంతో అప్పటి వరకు వారికి సమాచారం లేదా లేక మరేమైనా కారణం వల్ల రాలేదా అన్న అనుమానాలకు స్థానికులు కూడా వ్యక్తపరుస్తున్నారు. ఈరోజు నూతన సబ్ కలెక్టర్ బాధ్యత తీసుకోవాల్సిందిగా ఫైర్ ప్రమాదం వెనుక అనేక అనుమానాలు గతంలో దేశంలోనే అతిపెద్ద రెవిన్యూ డివిజన్ గా మదనపల్లి అనేక వివాదాస్పద భూములు పై కీలక నిర్ణయాలు గత ఐదేళ్లలో తీసుకున్నారని ఆరోపణలు ఈ నేపథ్యంలోనే కేసుల నుంచి తప్పించుకోవడానికి నిప్పంటించారంటూ ప్రజా సంఘాలు టిడిపి శ్రేణులు అనుమానిస్తున్నాయి.

# ఏపీలో జరిగిన హత్యలెన్ని - అధికారిక లెక్కలిలా..!



అమరావతి :వైసీపీ ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసింది. రాష్ట్రంలో హత్య రాజకీయాల పైన ఢిల్లీలో నిరసనకు సిద్దమైంది. ఇప్పటికే గవర్నర్ కు ఫిర్యాదు చేసిన వైసీపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సమయం లోనూ నిరసన కొనసాగించింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత 31 హత్యలు జరిగాయని వైసీపీ ఆరోపిస్తోంది. దీంతో, ప్రభుత్వం స్పందించింది. రాష్ట్రంలో జరిగిన హత్యల గురించి అధికారిక లెక్కలను వెల్లడించింది.

**రాజకీయ వివాదం :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయం నుంచి కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. ఇదే అంశం పైన పార్లమెంట్ లోనూ ప్రస్తావిస్తామని ఆ పార్టీ నేత మిథున్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 31 రాజకీయ హత్యలు జరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని...రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. ఢిల్లీ వేదికగా జరగిన హత్యలు..దాడుల వివరాలతో సహా ఫొటోలను ప్రదర్శిస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు.

**వైసీపీ నిరసనలు :**వైసీపీ ఆరోపణల సమయంలో అధికార యంత్రాంగం రాష్ట్రంలో హత్యల గురించి ఏపీ ప్రభుత్వం స్పందించింది. ఏపీలో 31 రాజకీయ హత్యలు జరిగాయన్న ఎంపీ మిథున్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించింది. జూన్ 4 నుంచి జులై 22 వరకు రాష్ట్రంలో రాజకీయ కారణాలతో జరిగిన హత్యలు 4 అని కీలక విషయాలను వెల్లడించింది. అందులో అనంతపురం జిల్లాలో 2, గుంటూరు జిల్లాలో 1, కర్నూలు జిల్లాలో 1 ఘటన జరిగాయని వివరించింది. మృతి చెందినవారిలో ముగ్గురు టీడీపీకి చెందినవారని స్పష్టం చేసింది. ఒకరు వైసీపీకి చెందినవారని వివరించింది.

**ప్రభుత్వ వాదన :** ఇవి కాకుండా పాతకక్షలు, రాజకీయ విభేదాలతో ఆవేశపూరితంగా జరిగిన గొడవల్లో పల్నాడు జిల్లాలో 1, శ్రీ సత్యసాయి జిల్లాలో 1 హత్య జరిగినట్టు వెల్లడించింది. ఈ ఘటనలో మృతులు ఇద్దరూ వైసీపీకి చెందినవారని పేర్కొంది. అధికారికంగా ఈ లెక్కలను వెల్లడించటంతో ఇప్పుడు వైసీపీ ఏ రకంగా స్పందిస్తుందనేది చూడాలి. ఇప్పటికే ఇవే లెక్కలపైన హెూం మంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేసారు. జగన్ చెబుతున్న లెక్కల్లో వాస్తవం లేదన్నారు. ఇప్పుడు ఈ వ్యవహారం ఢిల్లీ చేరటంతో చోటు చేసుకొనే పరిణామాల పైన ఆసక్తి కొనసాగుతోంది.

# ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో అగ్నిప్రమాదం.. సైలర్ మిస్సింగ్


న్యూఢిల్లీ : ఇండియన్ నేవీలో బ్రహ్మపుత్ర నౌక మామూలుది కాదు. ఇది రకరకాలుగా సేవలు అందిస్తోంది. భారత నేవీకి చాలా ముఖ్యమైన నౌక. అలాంటి అందులో ముంబై డాక్ యార్డ్ దగ్గర ఆదివారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది.ఆ తర్వాత నౌకలోని ఓ జూనియర్ సైలర్ మిస్సింగ్ అయ్యారు. ఓ పక్కకు ఒరిగిపోయిన నౌక.. ప్రస్తుతం డాక్ యార్డ్‌లోనే ఉంది.ఈ ఘటనపై భారత నౌకా దళం సోమవారం అధికారిక ప్రకటన చేసింది. "ఇండియన్ నేవల్ షిప్ బ్రహ్మపుత్ర ఆన్ బోర్డులో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ నౌక మల్టీ రోల్ ఫ్రిగేడ్. జులై 21 సాయంత్రం ముంబైలోని నావల్ డాక్ యార్డులో నౌకకు రీ-ఫిట్ చేస్తుండగా.. ఈ అగ్ని ప్రమాదం జరిగింది'' అని తెలిపింది.అగ్ని ప్రమాదం జరగగానే.. నౌకలోని సిబ్బందిని.. నావల్ డాక్ యార్డ్ లోని అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. ఆ తర్వాత మంటలు సోమవారం ఉదయానికి అదుపులోకి వచ్చాయి. ఆ తర్వాత మంటలు రాకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నారు.ఎన్ని ప్రయత్నాలు చేసినా, నౌక మాత్రం ఓ పక్కకు ఒరిగిపోయింది. దాన్ని తిరిగి మామూలు స్థితికి తేవడం కష్టమవుతోంది.ఈ



ఘటన గురించి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠీ.. వివరించినట్లు తెలిసింది.ఈ ఘటనపై నౌకాదళం దర్యాప్తుకి ఆదేశించింది. నౌకలోని వారంతా సురక్షితంగా బయటపడ్డారు. కానీ ఒక జూనియర్ సైలర్ మాత్రం మిస్సింగ్ అయ్యారు. ఆయన కోసం గాలింపు జరుగుతోందని నేవీ తెలిపింది.

# వారి ముఖచిత్రాలేమిటో..!

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో చోటు చేసుకుంటోన్న దాడులు, హత్యలు, అత్యాచారాలపై దేశ రాజధానిలో ఉద్యమించడానికి వైఎస్ఆర్సీపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమౌతోంది.50 రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను కేంద్రానికి వివరించాలని, ఈ పోరాటానికి కలిసి వచ్చే అన్ని పార్టీలను కలుపుకొంటామంటూ వైఎస్ జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే. బుధవారం ఢిల్లీలో నిర్వహించే ధర్నాలో తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్య నాయకులంతా పాల్గొనబోతోన్నారు.ఈ నేపథ్యంలో- వైఎస్ఆర్సీపీ రాజ్యసభ సభ్యుడు, పార్లమెంటరీ పార్టీ అధినేత వీ విజయసాయి రెడ్డి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను కలిశారు. సోమవారం రాత్రి ఆయన నివాసంలో ఈ సమావేశం ఏర్పాటైంది. దీనికి రాజకీయ ప్రాధాన్యత లేదని, మర్యాదపూరకంగా కలిసినట్లు చెబుతున్నారు.రాజ్యసభలో వైఎస్ఆర్సీపీకి 11 మంది సభ్యుల బలం ఉంది. అదే సమయంలో లోక్‌సభ తరహాలోనే ఇక్కడా తన సంఖ్యాబలాన్ని కోల్పోయింది బీజేపీ. బిల్లులు ఆమోదం



పొందాలంటే మిత్ర పక్షాలు లేదా తటస్థ పార్టీలకు చెందిన సభ్యుల ఓట్ల మీద ఆధారపడాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది.రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తేనే..రాజ్యసభలో అధికార ఎన్డీఏ పక్షం ప్రవేశపెట్టే బిల్లులకు మద్దతు ఇస్తామంటూ ఇటీవలే విజయసాయిరెడ్డి తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. అదే వైఖరిని కొనసాగించాలంటూ మొన్నటి పార్లమెంటరీ పార్టీ భేటీలో వైఎస్ జగన్ కూడా తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో సాయిరెడ్డి.. అమిత్ షాతో భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

# తమిళ రాజకీయాలలో సంచలనం



న్యూఢిల్లీ : తమిళ హీరో విజయ్ తమిళనాడులో రాజకీయ పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు.తమిళనాడు రాజకీయాల్లో పాదయాత్ర చేపట్టనున్న తొలి రాజకీయ పార్టీ నేతగా విజయ్.ఇప్పటికే తమిళింగా వెట్రి కజగం పార్టీ పేరును ప్రకటించిన నటుడు విజయ్.తమిళనాడులో 2026 జరగబోయే ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ వ్యూహ్యంతో యాక్షన్ పాన్లుతో పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్న నటుడు విజయ్.త్వరలో పాదయాత్రకు సంబందించిన అన్ని వివరాలు ల్లడించనున్నారు.100కు పైగా నియోజకవర్గాలలో పాదయాత్ర కొనసాగే విధంగా విజయ్ ప్రణాళికలు సిద్ధం అవుతున్నారు.ఈ పాదయాత్ర ద్వారా తమిళనాడులో అవినీతి, కులమత విభజన, అధికార దురాచారాలు వంటి సమస్యల పై పోరాటమే ఎజెండాగా నటుడు విజయ్ ప్రజలలోకి వెళ్లనున్నారు.విజయ్ రాజకీయ పాదయాత్రతో తమిళనాడులో రాజకీయగా ఎలాంటి ప్రభావం చూపిస్తారో వేచి చూడాల్సిందే.

# 'రోజుకు 14 గంటల పని'.. ఐటీ పరిశ్రమలే ఒత్తిడి తెస్తున్నాయ్: కర్ణాటక మంత్రి

బెంగళూరు: ఐటీ రంగంలో పనిచేసే ఉద్యోగుల పని గంటలు పెంచాలనే ప్రతిపాదన కర్ణాటకలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది.ఈ నేపథ్యంలో దీనిపై రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోశ్ లాడ్ సోమవారం స్పందించారు. పని గంటలు పెంచాలంటూ ఐటీ పరిశ్రమలే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయని వెల్లడించారు."ఉద్యోగుల పని వేళలను పెంచాలని నిర్ణయించింది ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే కాదు. సమయం పెంచాలంటూ స్వయంగా ఐటీ పరిశ్రమలే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. దీని కారణంగానే ఈ బిల్లు తీర్మానానికి వచ్చింది. ప్రస్తుతం ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉద్యోగుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే.. దీనిపై పారిశ్రామికవేత్తలు బహిరంగ చర్చ జరపాల్సిన అవసరముంది. ప్రజలు కూడా దీనిపై అభిప్రాయాన్ని పంచుకోవాలని కోరుతున్నా. అప్పుడే ఈ సమస్యకు సరైన పరిష్కారం దొరుకుతుంది" అని విలేకరుల సమావేశంలో మంత్రి తెలిపారు.ఈ అంశంపై ప్రధాన భాగస్వామ్య పక్షాలతో పాటు పబ్లిక్ డొమైన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ




అభిప్రాయాలను పంచుకోవాలని సంతోశ్ లాడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాగా.. ఐటీ/ఐటీఈఎస్/ బీపీఓ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజులో 12 గంటలకు మించి పని చేసేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుంది. రోజులో గరిష్ఠంగా 14 గంటల చొప్పున పని చేయడానికి వీలు కల్పించేలా ప్రతిపాదిస్తుంది. ప్రస్తుతం ఓవర్‌టైమ్‌తో కలిపి గరిష్ఠంగా 10 గంటలు మాత్రమే పని చేయించేందుకు అనుమతి ఉంది. కర్ణాటక ప్రభుత్వం చేస్తోన్న కొత్త ప్రతిపాదనపై కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

# జగన్ కంటే వైసీపీలో ఆ నేతే ఇప్పుడు గొప్ప గౌరవం..!



అమరావతి : వైసీపీ తాజా ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం అయింది. ప్రతిపక్ష హెూదాకు కావాల్సిన సీట్ల సంఖ్య దక్కలేదు. దీంతో..మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ప్రతిపక్ష నేత హెూదా రాలేదు.సభలో మూడు పార్టీల కూటమి అధికారంలో ఉండటంతో..ఏకైక ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైసీపీకే ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు. ఇక..జగన్ అసెంబ్లీలో వైసీపీ పక్ష నేత గానే కొనసాగుతున్నారు. ఇదే సమయంలో అదే పార్టీకి చెందిన మరో నేతకు మాత్రం కొత్త గుర్తింపు దక్కింది.రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత శాసన మండలిలో విపక్ష నేత ఖరారు పైన మండలి ఛైర్మన్ వైసీపీ అధినేత అభిప్రాయం కోరారు. జగన్ సూచన మేరకు పార్టీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డికి ప్రతిపక్ష నేత హెూదా కల్పిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసారు. గుంటూరుకు చెందిన లేళ్ల అప్పిరెడ్డి జగన్ ప్రభుత్వం హయాంలో కేవలం ఒక ఎమ్మెల్సీ. వైసీపీ కార్యాలయ కార్యదర్శి కూడా. అప్పటి సీఎం జగన్‌తో పోల్చుకుంటే అప్పిరెడ్డి స్థాయి చిన్నది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అయింది.ఈ హెూదాకు తగినట్టుగా అప్పిరెడ్డికి ప్రత్యేక చాంబర్, ప్రోటోకాల్, గౌరవమర్యాదలు లభిస్తాయి. కానీ, ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రికి మాత్రం ఇవేవీ ఉండవు. 58 స్థానాలు కలిగిన శాసనమండలిలో వైసీపీకి 38 సభ్యుల బలం ఉంది. దీంతో అప్పిరెడ్డిని ఆ సభలో ప్రతిపక్ష నేతగా ప్రభుత్వం గుర్తించింది. ఆ హెూదా లేని కారణంగా అప్పిరెడ్డికి లభించే గౌరవమర్యాదలు, ప్రోటోకాల్ జగన్‌కు లభించవు. జగన్ మాజీ సీఎంగా..వైసీపీ పక్ష నేతగా అసెంబ్లీకి హాజరు కానున్నారు. ప్రస్తుతం మండలిలో వైసీపీకే మెజార్టీ సభ్యుల బలం ఉంది.

# ఏపీ రాజధాని నిర్మాణంలోనూ పవన్ కల్యాణ్ ముద్ర..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు గడిచినా ఇప్పటికీ రాష్ట్రానికి రాజధాని లేదు. దీనిపై సోషల్ మీడియాలో ఇప్పటికీ ట్రోలింగ్ జరుగుతూనే ఉంది. పలు రాష్ట్రాల వారైతే మీకురాజధాని లేదంటగా అంటూ వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల కోసం అక్కడికి వెళ్లిన వారిని హేళన చేస్తున్నారు.ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అప్పట్లో పలు వేదికలపై ప్రస్తావించి ఆవేదన వ్యక్తం చేసేవారు. 2014లో విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి నడిబొడ్డులో ఉంటుందనే ఉద్దేశంతో అమరావతిని రాజధానిగా నిర్ణయించారు చంద్రబాబు నాయుడు. దేశ విదేశాలకు చెందిన సంస్థలతో రాజధాని నిర్మాణాలపై పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. అలా ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగింది. తాత్కాలిక ప్రాతిపదికన సచివాలయం, శాసనసభ, మండలి, హైకోర్టు భవనాలను నిర్మించారు చంద్రబాబు.ఇంతలో 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు అమరావతికి జైకొట్టిన వైసీపీ అధినేత ..సీఎం కాగానే మాట మార్చారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పరిపాలనా వికేంద్రీకరణ, మూడు రాజధానులు తీసుకొచ్చారు. అమరావతిలో శాసన రాజధాని, విశాఖలో పరిపాలనా రాజధాని, కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దీనికి తగినట్లుగానే అసెంబ్లీలో చట్టం సైతం చేసింది జగన్ సర్కార్. అయితే రాజధాని గ్రామాల రైతులు కోర్టులను ఆశ్రయించడంతో ఇది ముందుకు సాగలేదు. ఇదిగో వెళ్తున్నా, అదిగో వెళ్తున్నా అంటూ జగన్ కాలయాపన చేస్తూ వచ్చారు. తీరా ఎన్నికల సమయం దగ్గరపడటంతో ఈ అంశం అటకెక్కి ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రంగానే నిలిచింది.2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో రాజధాని అభివృద్ధిపై దృష్టి పెట్టింది. రహదారుల అభివృద్ధి, ఇప్పటికే ప్రారంభమైన భవనాల నిర్మాణాన్ని గాడిలో పెట్టడం, రాజధానిలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఏర్పాటు వంటి అంశాలపై చంద్రబాబు నాయుడు దృష్టి పెడుతున్నారు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్, హైదరాబాద్ - అమరావతి ఆరు వరుసల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, బెంగళూరు - విజయవాడ ఎకనామిక్ కారిడార్, నాగపూర్ - విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనులు ఇప్పటికీ ప్రారంభమయ్యాయి. విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు బైపాస్‌లతో అమరావతి రూపు రేఖలు మారిపోనున్నాయి.ఇకపోతే.. అమరావతిలో భవనాల ఆకృతులకు సంబంధించి దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సైతం పాలుపంచుకున్న సంగతి తెలిసిందే. ఏపీ ప్రభుత్వం కోరిక మేరకు లండన్ వెళ్లొచ్చిన జక్కన్న.. పాలనా నగరంలో అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు నిర్మాణాలపై నార్మన్ ఫోస్టర్ వర్క్ షాపును ఆయన ఆసక్తికరంగా తిలకించారు. అసెంబ్లీ భవనంలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చేసే ప్రతిపాదన రాజమౌళిదే. అమరావతి వంటి ఓ చారిత్రక కట్టడాల నిర్మాణంలో ఓ సినీ దర్శకుడి సలహాలు, సూచనలు తీసుకోవడం ఏంటని అప్పట్లో వైసీపీ ధ్వజమెత్తింది. కానీ చంద్రబాబు ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోలేదు.ఇదిలాఉండగా.. కూటమి ప్రభుత్వం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా భాగస్వామి కావడంతో రాజధాని అమరావతిపై తన మార్క్ చూపించాలని ఆయన కూడా భావిస్తున్నారట. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన సన్నిహితుడు దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ , ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయిలు గన్నవరం ఎయిర్‌పోర్టులో కనిపించారు . ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత సినిమాలను పక్కనబెట్టిన పవన్ కళ్యాణ్.. మరో మూడు నెలల వరకు తనను డిస్టర్బ్ చేయొద్దని నిర్మోహమాటంగా చెప్పేశారు. అలాంటిది త్రివిక్రమ్, ఆనంద్ సాయిలు అమరావతికి రావడం ఆసక్తిగా మారింది.తెలంగాణ తిరుపతి యాదాద్రి దేవాలయం నిర్మాణంలో ఆనంద్ సాయి కీలక భూమిక పోషించారు. యాదాద్రి నిర్మాణ అన్ని వర్గాల భక్తులు, ప్రజల నుంచి ప్రశంసలు అందుకొంటున్నది.

# చంద్రబాబు, పవన్‌కు ప్రాధాన్యత దక్కేనా - మోదీ లెక్కలేంటి..!

అమరావతి : కేంద్ర బడ్జెట్ ప్రజల ముందుకు వస్తోంది. ఈ రోజు పార్లమెంట్ లో కేంద్రం బడ్జెట్ 2024-25ను ప్రతిపాదించనుంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటులో టీడీపీ కీలకంగా ఉంది.రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమే అధికారంలోకి వచ్చింది. దీంతో, కేంద్రం నుంచి భారీ తోడ్పాటు ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన వాటి పైన చంద్రబాబు కేంద్రానికి నివేదించారు. మరి..బడ్జెట్ లో కేంద్రం ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత ఏంటి. నిధులు లెక్కలు ఎలా ఉంటాయి.

**కేంద్ర బడ్జెట్ :** కేంద్రం ఈ రోజు బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. కేంద్రంలో..ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. డబుల్ ఇంజన్ సర్కార్ తో ఏపీకి మేలు జరుగుతుందని ఎన్నికల సమయంలో బీజేపీ నేతలు హామీలు ఇచ్చారు. కేంద్రం నుంచి ఆశిస్తున్న వాటి పైన చంద్రబాబు ఢిల్లీలో ప్రధాని మోదీతో సహా..వరుసగా కేంద్ర మంత్రులను కలిసి వివరించారు. ప్రత్యేకంగా అమరావతి..పోలవరం పైన కేంద్ర సాయం పైన ఏపీ ప్రభుత్వం ఆశలు పెట్టుకుంది. రాజకీయంగానూ బడ్జెట్ కేటాయింపులు కీలకంగా మారనున్నాయి.

**ఏపీ వినతులు :** బడ్జెట్‌లో రాష్ట్రానికి ముఖ్యంగా అమరావతి రాజధాని, ఉమ్మడి గుంటూరు జిల్లాలో నిర్మాణదశలో ఉన్న రైల్వేప్రాజెక్టులు, గతంలో మంజూరై ఇంకా అడుగు ముందుకుపడని రైలుమార్గాలు, రహదారులకు నిధుల కేటాయింపుపై అందరూ ఆశలు పెట్టుకొన్నారు. అమరావతి నిర్మాణం కోసం ఆర్దికంగా



సాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. 2014-19 కాలంలో కేంద్రం ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ముఖ్య భవనాల నిర్మాణాల కోసం రూ 1500 కోట్లు..భూగర్భ డ్రైనేజీ కోసం మరో రూ 1000 కోట్లు కేటాయింపులు చేసింది.

**కేంద్రం కేటాయింపులు :** ఇప్పుడు అమరావతిలో రింగ్ రోడ్ కోసం కేంద్రం నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ కేటాయింపులను బడ్జెట్ లో ప్రస్తావించే అవకాశం ఉంది. అదే విధంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు నిదులు మంజూరు చేయనున్నట్లు సమాచారం. ప్రధానంగా పోలవరం కోసం ఏపీ ప్రభుత్వం సవరించిన అంచనాలతో పాటుగా పునరావాస ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతోంది.

# After Supreme Court scraps quota, Bangladesh protesters suspend agitation amid Hasina's crackdown

After the Supreme Court scrapped the contentious job quota, the Bangladesh student groups have suspended protests for 48 hours. Even as protesters have suspended their movement for now, the military continues to patrol the streets and internet remains suspended in the country.The protesters have given Prime Minister Sheikh Hasina an ultimatum that internet should be restored while their movement is suspended or they would return to the streets.In violence over the past one week or so, more than 160 people have been killed in clashes between protesters and security personnel. Hundreds more have been injured at over 500 protesters have been arrested.

**Uneasy calm after Supreme Court's fresh ruling**

